www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శనివారం 31, ఆగస్టు 2024 పేజీలు : 5

# ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- విష జ్వరాలు వ్యాప్తించకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**జనగామజిల్లా /రఘునాథపల్లి/( అక్షరం న్యూస్):** వర్షాకాలం నేపథ్యంలో విష జ్వరాలు వ్యాప్తించకుండా ప్రజలు, అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సూచించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జనగామ మున్సిపాలిటీలోని 7, 10వ వార్డులను సందర్శించి, పరిశీలించారు.

2లో..



# పర్యావరణ హిత మట్టి గణేషులను ప్రతిష్ఠించాలి

- వినాయక చవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కగా చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** వినాయక చవితి, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను అన్ని శాఖలు సమన్వయంతో పక్కగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్తంభాద్రి ఉత్సవ కమిటీ సభ్యులు, వివిధ శాఖల అధికారులతో వినాయక చవితి పండుగ, గణేష్ నిమజ్జనం ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పర్యావరణ హిత మట్టి గణేషులు ప్రతిష్టించేలా విస్తృత ప్రచారం చేయాలన్నారు. పిఓపి విగ్రహాలతో ఎన్నో అనర్థాలు ఉన్నాయని, ప్రజల్లో అవగాహన కల్పించి, చైతన్యం తేవాలన్నారు. మండపాల ఏర్పాటుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. మండపాల వద్ద పారిశుద్ధ్యం, విద్యుత్ ఏర్పాట్లు చేయాలని, పెద్ద విగ్రహాల మండపాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకొనేలా కమిటీ ప్రతినిధులకు అవసరమైన సూచనలు అందించాలని, నిమజ్జనం సంబంధించి నిర్దేశించిన ప్రదేశాలలో పూర్తిస్థాయి బారికేడ్స్, పబ్లిక్ అడ్రస్ సిస్టం త్రాగునీరు, లైటింగ్, మొబైల్ టాయిలెట్ నిర్వహించాలని అన్నారు. నిమజ్జనం పాయింట్ల వద్ద క్రేన్ లను ఏర్పాటు చేయాలని గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయాలని, వారి వివరాలు ముందుగానే జిల్లా యంత్రానికి అందించాలని మత్స్య శాఖ అధికారిని, నిమజ్జన పాయింట్ల వద్ద 108 వాహనాలు, ఏర్పాటు చేయాలని, ప్రతి పాయింట్ వద్ద, అలాగే మండల కేంద్రాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని, అధికారులు ఉత్సవ కమిటీ మెంబర్లతో సమావేశాలు మిగతా2 లో..



## ఇందిర మహిళా శక్తి యూనిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం/ తల్లాడ (అక్షరంన్యూస్):** ఇందిర మహిళా శక్తి పథకం క్రింద చేపట్టిన వివిధ యూనిట్లను లబ్దిదారులకు అందజేసేందుకు పటిష్ట ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మిగతా2 లో..



## తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలి

- పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారు
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్/చిగురుమామిడి/( అక్షరం న్యూస్):** చిన్నారులు, మహిళల ఆరోగ్య భద్రతకు జిల్లాలో శుక్రవారం సభ నిర్వహిస్తున్నామని మహిళల సమస్యల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మండలంలోని చిన్న ముల్కనూరులో నిర్వహించిన శుక్రవారం సభకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గర్భవతులు పౌష్టికాహారం తీసుకోవడం వలన పుట్టే పిల్లలు ఆరోగ్యవంతంగా పుడతారని పేర్కొన్నారు. పుట్టిన పిల్లలకు తల్లులు సంవత్సరం కాలం తల్లిపాలు ఇవ్వడం వలన పిల్లలు ఆరోగ్యవంతంగా జీవిస్తారన్నారు. పౌష్టికాహారం పైన అవగాహన లేక మహిళల్లో రక్తహీనత ఏర్పడి శిశు మరణాలు సంభవిస్తున్నాయన్నారు. వీటిని నివారించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా పౌష్టికాహారం అందిస్తుందన్నారు. పౌష్టికాహారం తీసుకోవడం మిగతా2 లో..



# పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### గిరిజన గురుకులంను తనిఖీ చేసిన ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్

**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ అక్షరం న్యూస్ :** గిరిజన గురుకులంను ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి శ్రీ కె.నాగార్జున రావు తో కలిసి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.తొలుత పాఠశాలకు చేరుకొని తరగతి గదిలో విద్యా బోధన పరిశీలించారు. బాలికలతో ముచ్చటించారు. అనంతరం కళాశాలకు చేరుకొని కళాశాల నిర్వహణ గురించి ప్రిన్సిపాల్ ఏ.పద్మావతి ని అడిగి తెలుసుకున్నారు. డార్మెటరీ రూమ్ ను తనిఖీ చేశారు. కిచెన్ రూమ్ ను పరిశీలించారు. వంట సామాన్ల స్టోర్ రూమును కూడా తనిఖీ చేశారు. విద్యార్థినిలకు అందిస్తున్న భోజనాలను ఆహార వస్తువులను పీవో స్వయంగా పరిశీలించారు. ఫుడ్ లీడర్లు విద్యార్థినులతో మాట్లాడారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ... నాణ్యమైన విద్యతోపాటు, పౌష్టికాహారమును పిల్లలకి అందించాలని సూచించారు. మెనూ ప్రకారం ఆహార వస్తువులను అందించాలని, పరిశుభ్రతను పాటించాలని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలను పెంపొందించేందుకు ప్రతి ఒక్కరు ప్రయత్నించాలని కోరారు.



# పర్యావరణ హిత మట్టి గణేషులను ప్రతిష్ఠించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసుకుని పండుగ, నిమజ్జనం సాఫీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రోడ్ల మరమ్మతులు చేయించాలని, విద్యుత్ వైర్లు వ్రేలాడకుండా చూడాలని, విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని ఆయన తెలిపారు. కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరూ సహకరించాలని, మండపాలలో గణేష్ ప్రతిమ ను ప్రతిష్టించే సమయంలో పోలీసు శాఖ సహాయ పడుతుందని తెలిపారు. నిమజ్జనం వద్ద సీసీ కెమెరాలతో అన్ని శాఖల సమన్వయంతో కంట్రోల్ రూం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని ఆన్నారు. నిమజ్జనం రోజున, రూట్ ప్లాన్ తయారుచేయాలని, షెడ్యూల్ ప్రకారం నిమజ్జనం త్వరితగతిన పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకోవాలని, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, అదనపు డిసిపి ప్రసాద రావు, జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం. రాజేశ్వరి, ఆర్డీవోలు గణేష్, రాజేందర్, స్తంభాద్రి ఉత్సవ కమిటీ బాధ్యులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిర మహిళా శక్తి యూనిట్ల పంపిణీకి ఏర్పాట్లు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులతో ఇందిర మహిళా శక్తి యూనిట్లపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికారులు క్షేత్రస్థాయిలో ఉంటూ మండల వారిగా మహిళా శక్తి పథకం కార్యాచరణ చేయాలన్నారు. స్థానికంగా ఉన్న డిమాండ్ ను బట్టి యూనిట్ల ఎంపిక చేయాలన్నారు. బ్యాంకు లింకేజ్ రుణాలతో పచ్చళ్ళ తయారీ, కిరాణా, మొబైల్ టిఫిన్, టైలరింగ్, మెకానిక్, టీ స్టాల్, మెడికల్ షాపు, ఫర్టిలైజర్ షాప్, మీ సేవా, పాడి పశువుల, పౌల్ట్రీ, బోటిక్, లాండ్రీ, బ్యూటీపార్లర్ మొదలగు వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటు కోరకు లబ్దిదారుల ఎంపిక చేపట్టాలన్నారు. యూనిట్లను నడుపుతూ, అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఒకే గ్రామం, ప్రాంతంలో ఒకే తరహా యూనిట్లు ఒకటి కంటే ఎక్కువ ఏర్పాటు కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. యూనిట్ క్యాచ్ మెంట్ ఏరియా లాభదాయకంగా వుండేలా చూడాలని, మండలాల వారిగా గుర్తించి, ఎంపికయిన యూనిట్ల గ్రౌండింగ్ కు చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు. యూనిట్ల గ్రౌండింగ్ ప్రక్రియ వెంటనే ప్రారంభించాలని, వారం వారం వారిగా గ్రౌండింగ్ యూనిట్ల లక్ష్యం పెట్టుకొని, తదనుగుణంగా కార్యాచరణ చేయాలన్నారు. యూనిట్ల గ్రౌండింగ్ నుండి, యూనిట్లు ఆయా వ్యాపారంలో నిలద్రొక్కుకోవడానికి కొంతకాలం పాటు అధికారులు పర్యవేక్షణ చేస్తూ, సహాయ సహకారాలు అందించాలన్నారు. సృజనాత్మక యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద ఎంపిక చేసిన లబ్ధిదారులు సంపూర్ణంగా అభివృద్ధి చెందాలని, ఈ దిశగా వ్యాపార ధోరణితో ఎదగాలని, ఉత్సాహంగా ఉన్న మహిళా సంఘాలకు ప్రాధాన్యం కల్పించాలని ఆయన అన్నారు. యూనిట్ తో అభివృద్ధి చెందిన వారి సక్సెస్ స్టోరీస్ ఇతరులకు తెలిసేలా ప్రచారం చేయాలని, దీనితో ఇతరులు ప్రేరణ పొందుతారని కలెక్టర్ తెలిపారు. అధికారులు, సిబ్బంది సమన్వయంతో వ్యవహరిస్తూ మహిళాశక్తి పథకంలో నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. గ్రామాలలో సింగిల్ యూసెజ్ ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, మహిళా స్వశక్తి సంఘాలకు ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అందించే రుణాలను సద్వినియోగం చేసుకునేలా ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి లో భాగంగా స్వయం సహాయక మహిళా సభ్యులను ప్రోత్సహిస్తూ, ప్రతి మహిళా సభ్యురాలు నెలకు కనీసం రూ. 15,000 వేల వరకు గ్రామంలోనే సంపాదించే విధంగా అవకాశం కల్పించాలన్నారు. జిల్లాలోని సంఘాలు, గ్రామ సంఘాలను ఏ, బి గ్రేడుల్లో ఉంచాలని, ఇందుకు ప్రతిఒక్కరు తమవంతు కృషి చేయాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, డిపిఎం లు, ఏపీఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# లెండి ప్రాజెక్టును సందర్శించిన జుక్కల్ ఎమ్మెల్యే





**మద్నూర్ / ఆగస్టు 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, రైతులతో కలిసి ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు లెండి ప్రాజెక్టు సందర్శించడం జరిగింది.ఎమ్మెల్యే ప్రాజెక్టు పనులు పరిశీలించి అధికారులను అడిగి ప్రాజెక్టు ప్లానింగ్ మరియు ఇతర వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ 35 ఏళ్ల క్రితం ప్రారంభించిన లెండి ప్రాజెక్టు పనులు నత్త నడకన సాగుతున్నాయని అన్నారు.గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టును గాలికి వదిలేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రాజెక్టు పూర్తి అయితే నియోజకవర్గంలోని మద్నూర్, బిచ్కుంద, జుక్కల్ మండలాలలో దాదాపు 22 నుండి 25 వేల ఎకరాలకు సాగు నీరు అందుతుందని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం మహారాష్ట్ర ప్రభుత్వంతో ప్రాజెక్టు నిర్మాణంపై చర్చలు జరిపి లెండి ప్రాజెక్టు పూర్తి నిర్మాణం చేసి నియోజక వర్గం రైతన్నలకు సహకారం అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు దృఢ సంకల్పంతో ఉన్నారన్నారు.అంతరాష్ట్ర జల సమస్యల పరిష్కారం కొరకు ఉన్నత కమిటీని ఏర్పాటు చేసి త్వరగా ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపడుతామన్నారు.ప్రాజెక్టుకు కావాల్సిన భూ సేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేస్తామన్నారు.2025 నాటికి జుక్కల్ నియోజకవర్గానికి లెండి ప్రాజెక్టు నీళు తీసుకొస్తామని హామీ ఇచ్చారు. లెండి ప్రాజెక్టు సందర్శనలో జుక్కల్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రైతన్నలు ఉన్నారు.

# ఇంటి పరిసరాలలో పరిశుభ్రత పాటిస్తేనే ఆరోగ్యం

**- ఆలేరు లో ఇంటి ఇంటి సర్వే.**



**నాగర్ కర్నూల్ జిల్లా /తెల్కపల్లి/ ఆగష్టు 30(అక్షరం న్యూస్ ):** కుటుంబంలో ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత పాటిస్తూ ఇంటి పరిసరాల శుభ్రత పాటించాలని. ఏ ఎన్ యం నిరంజనమ్మ అన్నారు.శుక్రవారం మండల పరిధి లోని ఆలేర్ లో డ్రైడే కార్యక్రమం నిర్వహించి కాలానుగుణంగా సోకే వ్యాధుల గూర్చి అవగహన కల్పించి నివారణ చర్యలో ఇంటింటా సర్వే నిహించారు. ఇటీవల కురుస్తున్న వర్షాలు,తద్వారా వృద్ధి చెందే దోమలు, క్రిమి కీటకాలు,వాటి ద్వారా సోకే విష జ్వరాలను సోకకుండా ఉండెందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చూచిస్తూ ఇంటింటా పరిసరాలను పరిశీలిస్తూ,ఆరోగ్యం అవగాహన కల్పించారు.మురికి కాల్వలను నీటి ట్యాంకులను ఇతర పరిసరాలను ఆశా కార్యకర్తలతో కలిసి సర్వేనిర్వహించారు.త్రాగునీటి పైపులు లీకేజీలు ఉన్నట్లయితే ప్రజలు వెంటనే గ్రామ పంచాయితీ కార్యదర్శికి తెలియజేయాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా,లార్వా లు చూపిస్తూ దోమక ాటు వ్యాధులపై ప్రత్యేక అవగాహన కల్పించారు.గ్రామంలో ప్రత్యేకంగా జ్వర పీడితుల సర్వే నిర్వహించారు .ప్రతి కుటుంబం దోమతెరలు వాడాల ని తెలిపారు,. అబేట్,టెమీపాస్ ను నీటి నిల్వ ఉన్నపాత్రలలోవేశారు.పరిసరాలను శుభ్రంగా ఉంచు కుంటూ ప్రతి కుటుంబం నీటిని మరగకాచి, చల్లార్చి, వడపోసి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త నిరంజనమ్మ ఆశా కార్యకర్త మంజుల గ్రామ మహిళా సంఘాల సభ్యులు కల్పన.కృష్ణ వేణి.కుర్మమ్మ. రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## తల్లులు పౌష్టికాహారం తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

వల్ల తల్లిపాల ద్వారా పిల్లలకు అలాగే తల్లులకు కూడా సరైన పోషకాలు అంది తల్లి, బిడ్డ ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రభుత్వం అందించే పౌష్టికాహారం పైన నిర్లక్ష్యం చేయకుండా సద్వీగం చేసుకోవాలన్నారు . ప్రభుత్వ ఆసుపత్రిలో సర్కారు ఆధునిక సదుపాయాలు కల్పిస్తుందని, ప్రైవేటు ఆస్పత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని ఆమె సూచించారు.జిల్లా వైద్యాధికారిని సుజాత మాట్లాడుతూ... గర్భిణీలు,బాలింతలు మహిళలందరూ ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాలని,సీజనల్ గా వచ్చే వ్యాధుల పైన జాగ్రత్త వహించాలని వివరించారు.జిల్లా మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖలో పనిచేసే అన్ని శాఖలవారు వారి యొక్క ఆవశ్యకతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తహసీల్దారు రమేష్, ఎంపీడీవో ఖాజా మొయినుద్దీన్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, సీడీపీవో శ్రీమతి,ఎంపీవో రాజశేఖర్ రెడ్డి,పల్లె దావఖన డాక్టర్ మాధురి,డిసిపిఓ శాంత, సంపత్,శ్రీలత,సఖి రేణుకా, ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి,పోషణ అభియాన్ జిల్లా కోఆర్డినేటర్ నాగరాజు, రోమిల,ప్రణీత అంగన్వాడి టీచర్లు, ఏఎన్ఎంలు,ఆయాలు ఆశాలు, మహిళా గ్రూప్ కార్యకర్తలు గర్భిణీలు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ నేపథ్యంలో వార్డుల్లోని పలు వీధులలో పర్యటించి, కాలనీల్లో వర్షపు నీరు నిల్వకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. మురుగు కాల్వలు, రోడ్లపై చెత్తను, పిచ్చి మొక్కలను ఎప్పటికప్పుడు తొలగించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పరిసరాల్లో పేరుకుపోయిన చెత్త కుప్పలను ట్రాక్టర్ లతో వెంటనే తొలగించాలని పారిశుద్ధ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం కాలనీల్లోని ఇంటి సభ్యులతో మాట్లాడారు. వారికి తగిన జాగ్రత్తలు చెప్పారు. జ్వరం, దగ్గు, జలుబు ఉంటే వెంటనే ఆసుపత్రికి వెళ్లి, వైద్యం చేయించుకోవాలని, అందుకు సంబంధించిన రక్త నమూనా పరీక్షలు చేయించుకొని, తగిన చికిత్స తీసుకోవాలని తెలిపారు. అలాగే డెంగ్యూతో బాధపడుతున్న రోగులను పరామర్శించి, మందులను సమయానికి తగ్గట్లుగా వేసుకోవాలని, చేతుల పరిశుభ్రత పాటించాలని, తాజా కూరగాయలు, పండ్లు తీసుకోవాలని వారికి సూచించారు. అదే విధంగా తగిన ఔషధాలు ఇవ్వాలని సంబంధిత మెడికల్ సిబ్బందికి సూచించారు. మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, వార్డు అధికారి సదానందం, శానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య, ఇతర సంబంధిత అధికారులు, మెడికల్ సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది, పాల్గొన్నారు.

## నష్టాల బాటలో నర్సరీలు..

**- ఆందోళన చెందుతున్న నర్సరీల యాజమాన్యం ..**



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ దమ్మపేట మండలం/ ఆగస్టు 30/ అక్షరం న్యూస్ :** తెలంగాణ రాష్ట్రంలోనే నర్సరీలకు అశ్వరావుపేట నియోజకవర్గం పెట్టింది పేరుగా ఒకప్పుడు విరాజిలింది, ముఖ్యంగా దమ్మపేట మండలం అత్యధికంగా మామిడి మొక్కల పెంపకం యొక్క నర్సరీలు ఏర్పడ్డాయి. ఆంధ్రప్రదేశ్ కడియపులంక తర్వాత తెలంగాణలో అత్యధిక ప్రాచుర్యం పొందిన నర్సరీల ప్రాంతం దమ్మపేటగా పేరుగాంచినది. నేటి పరిస్థితులు దృష్ట్యా నర్సరీల యాజమాన్యులు అత్యంత దుర్భర పరిస్థితిలో ఉన్నారని స్థానిక నర్సరీ యాజమాన్యుడు భరద్వాజ రాంబాబు ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన దగ్గర నుండి రాష్ట్ర మంత్రులు, ప్రజా ప్రతినిధులు ఎంతో గొప్పగా చెప్పుకునే దమ్మపేట ప్రాంత నర్సరీలు నేడు సరియైన అమ్మకాలు లేక దళారుల యొక్క దయాదాక్షిన్యాలపై బ్రతకాల్సిన పరిస్థితి వచ్చిందని, 90 రోజుల వ్యాపారం కోసం 9 నెలలు కష్టపడాల్సి వస్తుందని, ఈ నర్సరీల నిమిత్తం స్థానిక నిరుపేదలకు జీవనోపాధి కల్పిస్తున్న తమకు ప్రభుత్వం తరఫునుండి ఎటువంటి సహాయం చేకూరలేదని ప్రతినిత్యం స్థానిక నిరుపేదలకు జీవనోపాధి కల్పిస్తున్న ప్రభుత్వం నర్సరీ యాజమాన్యులను చిన్నచూపు చూస్తుందని, నర్సరీలకు పక్క జిల్లాలలో ఉచిత కరెంటు ఇస్తున్న మన జిల్లాలలో ఎందుకు ఇవ్వడం లేదని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. నర్సరీ మొక్కలు స్థాపించిన దగ్గర నుండి అవి పెరిగే వరకు చంటి పాపల్లా సాకుతూ రావాల్సి వస్తుందని, మొక్కలకు ఎటువంటి చీడ సోకకుండా అనునిత్యం జాగర్తలు తీసుకోవాల్సి వస్తుందని, ఇంతటి జాగ్రత్తలు తీసుకున్న అమ్మకాల విషయానికి వచ్చేసరికి నర్సరీ దళారులు హల్చల్ చేస్తూ వారు నిర్ణయించిన ధరకే మొక్కలు అమ్మాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఉన్నా లేకున్నా అప్పులు చేసి పెట్టుబడి పెట్టుకున్న కనీస మద్దతు ధర రావట్లేదని ఇప్పటికైనా తెలంగాణ ప్రభుత్వం నర్సరీ యాజమాన్యాల పట్ల దయ చూపించి ప్రభుత్వ సహాయ సౌకర్యాలు అందించాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

## మహిళలు తరచూ రక్త పరీక్షలు చేయించుకోవాలి

**-మహిళలు ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలి**
**-కొలిమికుంట మొదటి అంగన్వాడీ కేంద్రం లో**
**-జరిగిన శుక్రవారం సభ**



**చొప్పదండి/ కరీంనగర్,ఆగస్టు 30( అక్షరం న్యూస్ ):** చొప్పదండి మండలం కొలిమికుంట మొదటి అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం సభ ఏర్పాటు చేశారు. మహిళలు 13 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు అందరూ రక్త పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ఈ శుక్రవారం సభ లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, పిల్లల తల్లులు, అంగన్వాడీ టీచర్ మల్లేశ్వరి వున్నారు.

## పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -30(అక్షరం న్యూస్ ):** శ్రావణ మాసం నాలుగోవ శుక్రవారం సందర్భంగా ముస్తాబాద్ మండల ఉభయ ముదిరాజ్ సంఘాల ఆధ్వర్యంలో పెద్దమ్మ తల్లి దేవాలయల వద్దకు వెళ్లిపెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా మహిళలు .అమ్మవారికి పసుపు కుంకుమలు, గాజులు, ఒడి బియ్యం సమర్పించారు అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చనలు నిర్వహించారు. మంగళహరతులు సమర్పించారు పెద్దమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలు సుఖ సంతోషాలతో, పాడి పంటలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఆలయం వద్ద సకుటుంబ సపరివారంగా సామూహిక అన్నదానం కార్యక్రమం లో పాల్గొన్నారు. శ్రావణమాసంలో పెద్దమ్మ తల్లిని పూజించడం వల్ల పసుపు కుంకాలతో, సౌభాగ్యంతో ఉంటారని ముదిరాజ్ మహిళలు తెలిపారు. అధిక సంఖ్యలో ముదిరాజ్ సభ్యులు పాల్గొని స్వామి, అమ్మవారి ఆశీస్సులు, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో ముదిరాజ్ సంఘ సభ్యులు మహిళలు అధిక సంఖ్య లో పాల్గొన్నారు

## విజయవంతం చేయాలి



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 30/అక్ష రంన్యూస్:** సెప్టెంబర్ 4న చలో విద్యుత్ సౌ ధ మహాధర్నాకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వెంకటేశం పిలుపునిచ్చారు శు క్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని విద్యు త్ కార్యాలయం ఆవరణలో బిసి విద్యుత్ ఉద్యోగుల మహాధర్నా పోస్టర్ ను తన చే తుల మీదుగా ఆవిష్కరించారు ఈ కార్య క్రమంలో ఎల్లారెడ్డి డివిజన్ అధ్యక్షుడు స త్యనారాయణ గౌడ్ ప్రధాన కార్యదర్శి ర మేష్ గౌడ్ బిసి విద్యుత్ ఉద్యోగులు లక్ష్మీ నారాయణ గంగాధర్ మల్లయ్య మనోరం జన్ కాశిరాం చంద్రకాంత్ బాలయ్య శివ రాం తదితరులు పాల్గొన్నారు.

# ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్‌ని ప్రారంభించిన ఎమ్మెల్యే

**-మున్సిపాలిటీ కార్యాలయం వద్ద ప్రారంభించిన**
**-ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం**



**చొప్పదండి/ కరీంనగర్, ఆగస్టు 30 (అక్షరం న్యూస్ ):** కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణం లోని మున్సిపాలిటీ కార్యాలయం వద్ద మున్సిపాలిటీ వారు నిర్మించిన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ ని శుక్రవారం రోజున చొప్పదండి ఎమ్మెల్యే మేడిపెల్లి సత్యం ప్రారంభించారు. 15 వ ఆర్థిక సంఘం నిధులు పది లక్షల రూపాయల తో చొప్పదండి మున్సిపాలిటీ వారు ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ తో పాటు, గదిని కూడా నిర్మించారు. గత కొన్ని రోజులుగా మున్సిపాలిటీ కార్యాలయం లో వున్న వాటర్ ప్యూరిఫైడ్ ప్లాంట్ పని చేయకుండా ఉంది. అయితే శుక్రవారం రోజున నూతన ప్యూరిఫైడ్ వాటర్ ప్లాంట్ తో పాటు గదిని కూడా ప్రారంభించటం తో మున్సిపాలిటీ కార్యాలయం సమీపంలోని ప్రజలకు ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుంది. ఈయొక్క ప్రారంభోత్సవ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ, మున్సిపల్ కమీషనర్ కే. నాగరాజు,తహసీల్దార్ పీ. నవీన్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ ఇప్పనపెల్లి విజయలక్ష్మి, స్థానిక 9,10 వ వార్డు కౌన్సిలర్ లు కొత్తూరి మహేష్, కొత్తూరి స్వతంత్ర భారతి, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక





**- అధ్యక్షులుగా జంగా భూమరాజు**

**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -30(అక్షరం న్యూస్ ):** ముస్తాబాద్ మండల మాల మహానాడు సంఘం అధ్యక్షులు గా జంగా భూమరాజు ఏకగ్రీవంగా ఎన్నికయారు. ఉపాధ్యక్షులు గా గంగాధరి ఎల్లం, పులి వెంకటేష్,రేషు కిషన్, ప్రధాన కార్యదర్శి గా బత్తుల భాస్కర్,కార్యదర్శులు గా ఈరని రాజు, గోక స్వామి కోశాధికారి గా శాదలా లక్ష్మణ్, కార్యవర్గ సభ్యులు గా దోసెల పరమేష్, పిట్ల సురేష్,వేముల నర్సింలు సబ్బానీ మహేష్,పల్లటి కిషన్,జంగం మల్లేశం,మీడియా సెల్ ఇంచార్జి జంగా బాలకిషన్,గౌరవ సలహాదారులు గా మేరుగు కిరణ్,పిట్ల శ్రీను,బిల్లం స్వామి,ఈసరి కిషన్,ప్యారం రమేష్,తలారి నర్సింలు లు ఎన్నికయారు ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం అందరూ కలిసి మన హక్కుల కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఉంది ఎంతైనా ఉందని పేర్కొన్నారు. మాల మహానాడు సంగం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం హర్షణీయమని ఆయన అన్నారు మాల సంఘం పెద్దల సహకారంతో సంఘము బలోపేతం కోసం కృషి చేస్తానని అన్నారు. ఈ ఎన్నిక సమావేశం లో మండలం లోని అన్ని గ్రామాల మాలమహానాడు సభ్యులు పాల్గొన్నారు.

# డెంగ్యూ మలేరియా పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- ఎల్లారెడ్డి ఆర్ డి ఓ: మన్నే ప్రభాకర్**



**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 30/అక్షరం న్యూస్:** మలేరియా డెంగ్యూ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి ఆర్ డి ఓ మన్నే ప్రభాకర్ సూచించారు శు క్రవారం ఆయన ఎల్లారెడ్డి తాసిల్దార్ మ హేందర్ కుమార్ మున్సిపల్ కమిషనర్ శ్రీ హరి రాజుతో కలిసి ఎల్లారెడ్డి మున్సిపల్ కేంద్రంతోపాటు మండల కేంద్రంలోని లక్ష్మా పూర్ గ్రామాలలో పర్యటించి సీజనల్ వ్యా ధుల పట్ల ప్రజలకు అప్రమత్తం చేశారు ఈ సందర్భంగాసీజనల్ వ్యాధులైనమలేరియా డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జా గ్రత్త చర్యలు తీసుకోవాలని పంచాయతీ సి బ్బందికి సూచించారు అంగన్వాడి స్కూల్ పరిసరాలను పరిశీలించి పరిశుభ్రంగా ఉం చే విధంగా చర్యలు చేపట్టాలని సూచించా రు మురికి కాలువలను ప్రతిరోజు శుభ్రంగా ఉండేటట్లు చూడాలని దోమల మందును పిచికారి చేయాలని పిచ్చి మొక్కలను తొల గించి పచ్చదనంలో భాగంగా మొక్కలను నాటి కాలుష్యాన్ని నివారించాలని పంచాయతీ సిబ్బందికి సూచించారు.

# గీత కార్మికుడి కుటుంబానికి బీసీ కార్పొరేషన్ ఆర్థిక సాయం



**జనగామ జిల్లా /రఘునాథపల్లి /(అక్షరం న్యూస్) ఆగస్టు 30:** మండలంలోనిబాంజీపేటకు జిల్లా చెందిన గీత కార్మికుడు మాటూరి రమేష్ గౌడ్ ఇటీవల తాటి చెట్టుపై నుంచి కల్లు గీస్తూ ప్రమాదవశాత్తు కింద పడి మృతిచెందిన విషయం విధితమే. ఆకుటుంబానికి తక్షణ సాయంగా బీసీ కార్పొరేషన్ నుంచి రూ. 25 వేల చెక్కు ను జనగామ జిల్లా బీసీ సంక్షేమ అధికారి రవీందర్ శుక్రవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వంగ సదానందంగౌడ్, కేజీకేఎస్ రఘునాథపల్లి మండల అధ్యక్షుడు బుర్ర లక్ష్మీనారాయణ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు గైని శ్రీనివాస్ గౌడ్, భాంజీపేట మాజీ ఎంపీటీసీ రచ్చ సోమనాథ్, గ్రామ గౌడ సంఘం అధ్యక్షులు పగిడిపల్లి రాజు గౌడ్, ఆకుల కొండయ్య గౌడ్, యాదగిరి గౌడ్, పుల్ల వెంకటేష్ పాల్గొన్నారు.

# అధిక వడ్డీపై కొరడా..





**రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /ఆగస్ట్ -30(అక్షరం న్యూస్ ):** సామాన్యుల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని అధిక వడ్డీతో వారి నడ్డి విరుస్తున్న వ్యక్తుల పై ముస్తాబాద్ పోలీసులు కొరడా ఝుళిపించారు. అక్రమ వడ్డీ వ్యాపారులు జనాలను జలగల్లా పీల్చుకుతింటున్నారు. ప్రజల అవసరాలను ఆసరాగా తీసుకుని పెద్ద మొత్తంలో వడ్డీలు వసూలు చేస్తూ అమాయకుల నడ్డి విరుస్తున్నారు. ఆరోగ్యం బాలేకనో.. ఇంట్లో అవసరాలకో వారి నుంచి డబ్బులు తీసుకుంటున్న జనాలు వ్యాపారులు డిమాండ్? చేసినంత వడ్డీలు చెల్లిస్తూ ఆర్థికంగా తీవ్ర నష్టపోతున్నారు. పోలీస్? అధికారులకు ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో శుక్రవారం ముస్తాబాద్ మండల కేంద్రం తో పాటు వెంకట్రావు పల్లి గ్రామలలో వడ్డీ వ్యాపారుల ఇండ్లపై దాడిచేసి ఖాళీ చెక్కులు, పేపర్లు, ప్రామిసరి నోట్లు స్వాధీనం చేసుకున్నారు. దీంతో వడ్డీ వ్యాపారుల బాగోతంపై పోలీసులు యాక్షన్? చేపట్టడం మండలం లో హాట్? గా మారింది. అనంతరం వడ్డీ దందా చేస్తున్న నలుగురు పై కేసు నమోదు చేశారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ అధిక వడ్డీలతో సామాన్యులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ ఐ గణేష్ హెచ్చరించారు. ప్రజల ఆర్థిక అవసరాలను ఆసరాగా చేసుకుని వడ్డీలకు డబ్బులు ఇచ్చి.. అధిక వడ్డీలు వసూలు చేసే వారిపై చర్యలు తప్పవన్నారు.

# గిరిజన పిల్లలకు ఐటీసీ చేయూత

**- గిరిజన గురుకుల కళాశాల బాలికలు పదిమంది ఐటీసీ ఆర్థిక సహకారానికి ఎంపిక**
**- ఐఐటి, నీట్, స్పోర్ట్స్ లో రాణించిన ఒక్కొక్కరికి రూ. 25 వేలు సహాయం**
**- ఐటిడిఏ పిఓ చేతులమీదుగా ఆర్థిక సహకారం అందజేత**
**- బాలికలు ధైర్యంగా ఉంటూ ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఐటిడిఏ పిఓ**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 30/ అక్షరం న్యూస్ :** గిరిజన గురుకులంలో చదివి ఐఐటి, నీట్ సాధించిన, క్రీడల్లో రాణిస్తున్న పూర్వ, ప్రస్తుత మొత్తం పదిమంది బాలికలు భద్రాచలం ఐ.టి.సి. పి.ఎస్.పి.డి ఆర్థిక సహకారానికి ఎంపికయ్యారు. ఒక్కొక్కరికి రూ. 25 వేలు చొప్పున చెక్కులను శుక్రవారం ఐటిడిఏ పి.ఓ శ్రీ రాహుల్ ఐఏఎస్ గారి చేతుల మీదుగా బాలికలకు మరియు వారి తల్లిదండ్రులకుఅందజేశారు. భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రాంగణంలో జరిగిన ఈ వేడుకలో... ఐటీడీఏ పిఓ శ్రీ రాహుల్ ఐఏఎస్ గారు ముఖ్యఅతిథిగా పాల్గొని ఈ నగదు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా పిఓ గారు మాట్లాడుతూ... ఐఐటి, నీట్, స్పోర్ట్స్ లో రాణించిన భద్రాచలం గిరిజన గురుకుల బాలికలను ఆయన అభినందించారు. వీరిని ప్రోత్సహిస్తూ ఐటిసి ఆర్థిక సహకారం అందజేయడం ప్రశంసంచదగ్గ విషయం అన్నారు. బాలికలు ధైర్యంగా ఉండి, లక్ష్యాన్ని పెట్టుకొని, గమ్యస్థానాన్ని చేరుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఐటీసీ పీ.ఎస్.పీడీ హెచ్ఆర్ మేనేజర్ శ్రీ డి. చంగల్ రావు గారు మాట్లాడుతూ...తమ ఐటీసీ తరపున చదువులో రాణిస్తున్న పిల్లలను ప్రోత్సహించేందుకు ఇటువంటి ఆర్థిక సహకారాన్ని అందజేస్తున్నట్లు వెల్లడించారు. ఈ నగదును పిల్లలు సద్వినియోగం చేసుకొని తమ తమ చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గిరిజన గురుకులాల ప్రాంతీయ సమన్వయ అధికారి శ్రీ కే నాగార్జున రావు గారు, భద్రాచలం గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ శ్రీమతి ఏ.పద్మావతి గారు,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఎస్ రమాదేవి గారు, ఐటిసి భద్రాచలం మహిళా సమితి వైస్ ప్రెసిడెంట్ రేష్మ ప్రణవ శర్మ , సెక్రటరీ ఆల్క ప్రఫుల్ల ,భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల హిస్టరీ లెక్చరర్ తోటమల్ల బాలయోగి తదితరులు పాల్గొన్నారు.

## మదర్ థెరిసా డిగ్రీ కళాశాల యందు పి.జి. లైఫ్ సైన్స్ కోర్సుల అనుమతి..



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 30/ అక్షరం న్యూస్ :** స్థానిక భద్రాచలం మదర్ థెరిస్సా డిగ్రీ కళాశాల యందు ఈ విద్యా సంవత్సరం కు (2024-25) కాకతీయ యూనివర్సిటీ వారు పి.జి.లైఫ్ సైన్స్ కోర్సులు- ఎం.ఎస్సీ బోటనీ, ఎం.ఎస్సీ జువాలజీ , మంజూరు చేశారు. భద్రాచలం ఏజెన్సీ నందు మొట్ట మొదటి సారిగా పి.జి లైఫ్ సైన్స్ విభాగం నందు అనుమతి పొందిన ఏకైక విద్యా సంస్థ మదర్ థెరిసా.ఉన్నత చదువుల కోసం సుదూర ప్రాంతాలకు విద్యార్థులు వెళ్లకుండా,ఉన్నత చదువుల సాధన మరియు ఉజ్వల భవిష్యత్ కై ఈ కోర్సులు ఉపయోగ పడతాయి అని వీటిని ఏజెన్సీ విద్యార్థులు ఉపయోగించ కోవాలని,ఉన్నత చదువుల ద్వారా తమ భవిష్యత్ కు బంగారు బాటలు వేసుకోవాలని కరెస్పాండంట్ టీ.ప్రభాకర్ చైర్మన్, టీ.భిక్షం , ప్రిన్సిపాల్ బి.నాగేశ్వరరావు , మరియు అధ్యాపక బృందం పత్రిక ప్రకటన యందు తెలియచేసారు.

## చిరువ్యాపారులకు రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం

**- భద్రాచలం ఏ యస్ పీ అంకిత్ కుమార్ సంఖ్వార్**



**భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ ఆగస్టు 30 /అక్షరం న్యూస్ :** జీవనోపాధి కోసం రోడ్డుపై కూరగాయలు, పండ్లు, టీ లు కాఫీలు టిఫెన్లు అమ్ముకుని జీవనం సాగించే నలుగురు చిరువ్యాపారులకు 60 వేల రూపాయల విలువ గల తోపుడు బండ్లను చార్జబుల్ దీపాలను అందించి రోటరీ చేయూతనివ్వడం అభినందనీయం అని అభినందిస్తూ ఈ ప్రాంతంలో రోటరీ క్లబ్లులు మరిన్ని సేవా కార్యక్రమాలు చేయాలని కార్యక్రమానికి ముఖ్యఅతిథి గా పాల్గొన్న భద్రాచలం ఏ యస్ పీ ఐపీయస్ అధికారి అంకిత్ కుమార్ సంఖ్వార్ పేర్కొన్నారు రోటరీ క్లబ్ ఆఫ్ రివర్సైడ్ అధ్యక్షులు డా.రమేష బాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాల తాజా మాజీ గవర్నరు డాబూసిరెడ్డి శంకర్ రెడ్డి, భద్రాచలం గ్రామ పంచాయతీ కార్యదర్శి చెరుకుమిల్లి శ్రీనివాసరావు, ప్రోగ్రాం చైర్మన్ రొటేరియన్ ధనికొండ రాఘవయ్య కార్యదర్శి రొటేరియన్ గంజి సంపత్ లతో పాటు ముఖ్యఅతిథి ఏయస్పీ చేతులమీదుగా రోటరీ క్లబ్ ఆప్ రివర్ సైడ్ నందు నూతన సభ్యులుగా చేరిన బొలిశెట్టి రంగారావు రిటైర్డ్ ఈ ఈ ప్రభాకర్ మరియూ నాగేశ్వర్ రావులు పాల్గొన్నారు.?

## పదవి విరమణ శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీటిసి




**కామారెడ్డి జిల్లా/నాగిరెడ్డిపేట్-ఎల్లారెడ్డి/ఆగస్టు 30/అక్షరంన్యూస్:** నాగిరెడ్డిపేట మండలంలోని పెద్ద ఆత్మకూరు గ్రామానికి చెందిన కుంటగోవర్ధన్ రెడ్డి గత 39 సంవ త్సరాలుగా కేంద్ర ప్రభుత్వ డిఫెన్స్ విభాగం లో అసిస్టెంట్ ఇంజనీర్ గా విధులు నిర్వ హించి శు క్రవారంపదవివిరమణ పొందారు ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట మాజీ జెడ్పి టిసి మనోహర్ రెడ్డి హైదరాబాదులోని చీ ఫ్ ఇంజనీర్ కార్యాలయంలో ఆయనకు మ ర్యాదపూర్వకంగా కలిసిశాలువాతో సన్మా నించి పుష్పగుచ్చం అందించి పదవి విరమ ణ శుభాకాంక్షలు తెలిపారు ఆత్మకూర్ గ్రా మానికి చెందిన కుంటగోవర్ధన్ రెడ్డి కేంద్ర ప్ర భుత్వ విభాగంలో 39 సంవత్సరాల సుదీర్ఘ కాలంపాటు సేవలు అందించడం తమ ఊ రికిఎంతో గర్వించదగ్గ విషయమని ఆయ న తనశేషజీవితాన్ని సుఖసంతోషాలతో గ డపాలని భగవంతుని ప్రార్థిస్తున్నట్లు తెలి పారు.

## రుణ మాఫీ కానీ రైతుల కుటుంబ నిర్ధారణ చేస్తున్న వ్యవసాయ అధికారులు



**మద్నూర్ /ఆగస్టు 30 (అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** బాన్సువాడ కేంద్రంలోని సొసైటీలో వ్యవసాయ అధికారులు రుణ మాఫీ కానీ వారి యొక్క కుటుంబ నిర్ధారణ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రత్యకంగా రేషన్ కార్డులు లేని వారి కోసం నోడల్ అధికారి ద్వారా కుటుంబ సభ్యుల యొక్క వివరాలు తెలుసుకొని వారికి సెల్ఫీ ఫోటో ద్వారా అప్లోడ్ చేసి రైతులకు సహకారం చేయడం జరుగుతుందని తెలిపారు. రుణ మాఫీ కానీ రైతులు రేషన్ కార్డు లేని వారికి స్వయంగా వ్యవసాయ అధికారిణి ఏ. ఈ. ఓ. కావ్య ఫోన్ ద్వారా తెలియజేసి రైతన్నలకు యొక్క కుటుంబ నిర్ధారణ కొరకు తెలియ జేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమం లో నోడల్ అధికారి ఏ. ఓ., ఏ. ఓ. లు పాల్గొన్నారు.

## పల్లె దవాఖానలలో హెచ్. ఐ.వి. స్క్రీనింగ్ పరీక్షలు



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 30**

**అక్షరం న్యూస్ :**

కమీషనర్ ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ హైదరాబాద్ మరియు ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ ఎయిడ్స్ కంట్రోల్ సోసైటి ఆదేశాల మేరకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయల యందలి సమావేశ మందిరంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం పల్లెదవాఖాన లలో పని చేయుచున్న యంఎల్ హెచ్.పిలకు హేచ్ఐవి స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుటకు ఒక రోజు శిక్షణ నిర్వహించామని డా.కె. ప్రమోద్ కుమార్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అదికారి పెద్దపల్లి అన్నారు ఇప్పటి నుండి జిల్లాలోని వివద ఆసుపత్రులలో గల ఐసిటిసి కేంద్రములతో పాటు పల్లె దవాఖానలో కూడా హెచ్ఐవి పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుంది అని అన్నారు అనంతరం సుల్తానాబాద్ లో ప్రైవేట్ ఆస్పత్రిలను తనిఖీ నిర్వహించారు అనుమతులు లేకుండా నడుపుచున్న పిల్లల ఆసుపత్రి మరియు రెండు దంత వైద్యశాలలకు నోటిసులిచ్చి అనుమతులు పొందే వరకు మూసి వేయాలని ఆదేశాలు జారీ చేశాం అని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ అనుమతులు లేకుండా ప్రైవేట్ ఆసుపత్రులు నడిపే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటాము అని అన్నారు ప్రతి ఆసుపత్రి నందు ధరల పట్టిక సేవలు అందించు డాక్టర్ల వివరాలు మరియు సేవల వివరాలను రిసిప్షన్ కౌంటర్ లో ప్రదర్శించాలి అని అన్నారు ఈ కార్యక్రమములో డా.జి.అన్నప్రసన్న కుమారి ఎడిపిహెచ్ఒ డా.కెవి సుధాకర్ రెడ్డి ప్రోగ్రామ్ అధికారి జిల్లా ఎయిడ్స్ కంట్రోల్ ప్రోగ్రామ్ మెనెజర్ శ్రీ కె.సురెందర్ రెడ్డి శ్రీ పి.ఆర్.శ్రీనివాస్ జిల్లా ఐసిటిసి సూపర్ వైజర్ శ్రీ జి.శంకర్ శ్రీ కట్కూరి శంకర్ శ్రీ సత్యానందం మరియు శ్రీ రవికుమార్ జిల్లా ఐసిటిసి కౌన్సిలర్ లు పాల్గోన్నారు

## బదిలీపైవెళ్తున్న ఏఎస్ఐ కు ఘనసన్మానం

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి**

**/ఆగస్టు30 /అక్ష రంన్యూస్:**



ఎల్లారెడ్డి పోలీస్ స్టేషన్ లో గత మూడున్నర సంవత్సరాలుగా సమర్థవంతంగా విధులు నిర్వర్తించి కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీస్ స్టేషన్ కు బదిలీపై వెళ్తు న్న ఏఎస్ ఐ కె నర్సింగ్ రావు కు శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ తో కలిసి పూలమాలవేసి శాలువాతో ఘ నంగా సన్మానించారు ఈ సందర్భంగా సర్కి ల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ మాట్లాడు తూ ప్రభుత్వ ఉద్యోగులకు ఉద్యోగరీత్యా బదిలీ సర్వసాధారణమని తాము ఎక్కడ విధులు నిర్వహించిన అంకితభావంతో వృ త్తి ధర్మాన్ని నిర్వర్తించి పోలీస్ శాఖకు మం చి పేరు తీసుకురావాలని సూచించారు అ నంతరం పట్టణ ఎస్ ఐ బొజ్జమహేష్ మా ట్లాడుతూ మూడున్నర సంవత్సరాలు ని జాయితీగా తమ విధులను నిర్వహించి ఎ ల్లారెడ్డి పట్టణ ప్రజల మన్ననలు పొందడం తో పాటు సిబ్బందికి అన్నిరకాలుగా అందు బాటులో ఉండి వారికి సహాయ సహకారా లు అందించినందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ అబ్దుల్ ముజీబ్ సిద్ధిఖీ జమేదార్ అంజయ్య కాని స్టేబుళ్లు రమేష్ వసుంధర్ భావ్య శ్రీ హెూం గార్డ్ లు అశోక్ గౌడ్ పెంటయ్య తదితరు లు పాల్గొన్నారు.

# ముహమ్మద్ ప్రవక్త పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రామ్‌గిరి బాబాను వెంటనే అరెస్టు చేయాలి







**- ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ముస్లింసోదరు ల భారీ నిరసన ర్యాలీ**

**- పోలీసుల భారీ బందోబస్తు**

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/ఆగస్టు 30/అక్షరంన్యూస్:** ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు తమ ఆరాధ్య దైవంగా భావించే ముహమ్మద్ ప్రవక్త పై మహారాష్ట్రకు చెంది న రామ్ గిరి బాబా చేసిన అనుచిత వ్యా ఖ్యలకు నిరసిస్తూ శుక్రవారం ఎల్లారెడ్డి ప ట్టణ కేంద్రంలో పట్టణానికి చెందిన ముస్లిం మైనారిటీ సోదరులు శాంతియుత భారీ ర్యాలీ నిర్వహించారు ముస్లిం కమిటీ అధ్య క్షుడు మాజీ జెడ్పిటిసి షేక్ గయాజుద్దీన్ ఆ ధ్వర్యంలో వందలాదిమంది ముస్లిం సోద రులు ఉస్మానియా మస్జిద్ నుండి పట్టణం లోని ప్రధాన రహదారి గుండా బస్టాండ్ గాంధీ చౌక్ రోడ్డు మీదుగా తహసిల్ కార్యా లయం వరకు ముహమ్మద్ ప్రవక్తపై అనుచి త వ్యాఖ్యలు చేసిన రామ్ గిరి బాబాకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తహసిల్ కార్యాలయానికి చేరుకొని తహసిల్దార్ మ హేందర్ కుమార్ కు వినతి పత్రాన్ని అంద జేశారు .అనంతరం రామగిరి బాబా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొందరు ముస్లిం మైనారిటీల మనోభావాలు దెబ్బతినేలా వ్యవహరించి సెక్యులర్ భారతదేశంలో అన్నదమ్ములుగా మెలుగుతున్నహిందూ ముస్లిం సోదరుల మధ్య చిచ్చు పెట్టడానికి చేసే ప్రయత్నాన్ని తీవ్రంగా ఖండించారు ముహమ్మద్ ప్రవక్తపై అనుచితవ్యాఖ్యలు చేసిన రామగిరి బాబా ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించా లని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ముస్లిం కమిటీ అధ్యక్షుడు షేక్ గయాజుద్దీ న్ ముబీన్ అహ్మద్ మొహమ్మద్ ల్యాఖత్ అలి మహమ్మద్ జలాల్ మాజీ ఎంపీటీసీ శఖవత్ అలీ యూసుఫ్ ఖాన్ మొహమ్మద్ అబ్దుల్ రఫీక్ రఈసుర్ రెహమాన్ సయ్యద్ గఫార్ మొహమ్మద్ యూనుస్ అశ్వ కుర్రహ్మన్ ఇంతియాజ్ అబ్దుల్ ఖదీర్ మక్సూద్ అలీ తదితరులు పాల్గొన్నారు ర్యాలీ సంద ర్భంగా పట్టణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్ పట్టణ ఎస్సై బొజ్జ మహేష్ పోలీసు సిబ్బందితో భారీబందోబస్తునిర్వహించి పర్యవేక్షించారు.

## పార్టీ ఇచ్చిన లక్ష్యానికి మించి సభ్యత్వాలు నమోదు చేయాలి

**కోహెడ/సిద్దిపేట,ఆగస్టు 30 (అక్షరం న్యూస్) :** పార్టీ సభ్యత్వ నమోదులో కోహెడ మండలానికి పార్టీ నాయకత్వాం ఇచ్చిన లక్ష్యానికి మించి సభ్యత్వం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. కోహెడ మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు బిజెపి మండల ప్రధానకార్యదర్శి పిల్లి నర్సయ్య గౌడ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ జాతీయ రాష్ట్ర జిల్లా నాయకత్వం ప్రతి పోలింగ్ బూత్ లో 200.సభ్యత్వాలు చేయించే లక్ష్యాన్ని ఇచ్చారు దానికి మించి కోహెడ మండలంలో సభ్యత్వ నమోదు చేయించి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండా ఎగిరేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు సెప్టెంబర్ 02 జాతీయ అధ్యక్షుడు మొదటి సభ్యత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి ఇచ్చి ప్రారంభిస్తారు రాష్ట్ర అధ్యక్షుడు సెప్టెంబర్ 3 జిల్లా అధ్యక్షుడు సెప్టెంబర్ 4 మండల అధ్యక్షుడు సెప్టెంబర్ 5 సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించేందుకు పార్టీ నిర్ణయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సభ్యత్వ నమోదు కన్వీనర్ మ్యాకాల రజినీకాంత్ రెడ్డి, కొకన్వీనర్ దావా శేఖర్, తాజమాజి ఎంపిటిసి తూటి బాపురెడ్డి-సుజాత, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యుడు గుగ్గిళ్ల శ్రీనివాస్, చేను తిరుపతి, కెడికె కిష్టారెడ్డి, బిజెపి మండల ఉపాధ్యక్షులు ఎర్రవెల్లి హరిదాస్, దాసరి వెంకటేష్, బొమ్మగాని శివకుమార్, చేపూరి తిరుపతి, కోశాధికారి మోడీ లక్ష్మయ్య, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రామంచ రాంచంద్రరెడ్డి, బిజెవైఎం మండల అధ్యక్షుడు కంది సత్యనారాయణ రెడ్డి, వివిధ బాధ్యతల్లో ఉన్న నాయకులు కొండబత్తిని సతీష్, బండ సుమన్ యాదవ్, ముంజ సాగర్ గౌడ్,కొండేటి నగేష్,పోతూ అచ్యుత్, ఎడమల రాజు, ఎసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, జాలిగం సంపత్, పాల్గొన్నారు.



## వర్తక సంఘం ఆధ్వర్యంలో సీఐ ప్రవీణ్ కుమార్‌కి సన్మానం

**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 30 అక్షరం న్యూస్ :** పెద్దపల్లి వెండిబంగారు వర్తక సంఘం మరియు పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అద్వర్యంలో పెద్దపల్లి సీఐ ప్రవీణ్ కుమార్ ని మర్యాద పూర్వకముగా కలసి శాలువాతో ఘనంగా సత్కరించటం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కట్టా సదానందం మరియు జిల్లా ప్రధానకార్యదర్శి రంగు శ్రీనివాస్ దురిశెటి శ్రీనివాస్ దేవరకొండ రాజు మడుపు శ్రీకాంత్ కట్టా రాజనందం బాణాల లక్ష్మణ్ సిరికొండ వేణు కాసర్ల నర్సింహాచారి కట్ట సంజీవ్ దేవరకొండ వెంకటేశ్వర్లు కలసి శుభాకాంక్షలు తెలిపారు

